Cell: 93953 85229
86887 83383
Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
hmda GHMC RERA
GSTIN : 36AALCT0108J1ZD
CIN :U68200TS2024PTC185715
TC
TAGARAM CONSTRUCTIONS DREAM TO REALITY
TAGARAM
CONSTRUCTIONS PRIVATE LIMITED

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 169 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | ఆదివారం 24 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

# నా సొంత నియోజకవర్గ ప్రజల్ని నేనెందుకు ఇబ్బంది పెడతాను?

## 'అది ఫార్మా సిటీ కాదు..ఇండస్ట్రియల్ కారిడార్'

- కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదు...ఇండస్ట్రియల్ కారిడార్ అన్న సీఎం
- నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమని వెల్లడి
- భూసేకరణ పరిహారం పెంపును కూడా పరిశీలిస్తామనిల హామీ



**శాసనసభ / హైదరాబాద్ :** నా సొంత నియోజకవర్గ ప్రజలను నేనెందుకు ఇబ్బంది పెడతాను అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అలాగే కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని,ఇండస్ట్రియల్ కారిడార్ అని వెల్లడించారు. లగచర్ల ఘటనపై నేడు వామపక్ష పార్టీల ప్రతినిధుల బృందం సీఎంకు వినతి పత్రం అందించింది. ఈ సందర్భంగా వారితో సీఎం మాట్లాడుతూ...కొడంగల్ నియోజకవర్గంలో యువతీయువకులకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమన్నారు.అక్కడ కాలుష్య రహిత పరిశ్రమలనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

మిగతా »»4లో

# ఈ విజయం మీదే..

## ఇక నా గళం వినిపిస్తా ప్రియాంక గాంధీ

4



## రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్ధాలు, అసత్యాలు మాని ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు చెప్పిన అబద్ధాలకు అక్కడి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.



4లో

**శాసనసభ / హైదరాబాద్ :** ఇక్కడ ఆరు గ్యారంటీలు అమలు చేయకుండానే అన్ని హామీలు అమలు చేసినట్లు చేసిన దొంగ ప్రచారానికి మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని చెప్పారు. తెలంగాణ ప్రజల రూ. 300 కోట్ల సొమ్ముతో పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చి మహారాష్ట్రలో తిమ్మిని బమ్మిని చేద్దామనుకున్న రేవంత్ ఆటలు సాగలేదన్నారు. మహారాష్ట్ర లో కాంగ్రెస్ ఘోర ఓటమి నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలు అంటించారు. తెలంగాణలో ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తామని హామీ ఇచ్చి ఆ హామీని నెరవేర్చకుండానే మహారాష్ట్రలో మహిళలకు రూ. 3000 రూపాయలు ఇస్తామని నయవంచన చేసే కుట్రను ప్రజలు గుర్తుపట్టారని చెప్పారు.

## ఆ పిల్లల కుటుంబాలకు 10 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి.. ఎమ్మెల్సీ కవిత డిమాండ్



**శాసనసభ / హైదరాబాద్ :** ప్రభుత్వ పాఠశాలల్లో పది రోజులకో పసిబిడ్డ ప్రాణం పోతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పసి బిడ్డల ప్రాణాలను ప్రాధాన్యత గల అంశంగా స్వీకరించి తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

మిగతా »»4లో

## హైదరాబాద్‌లో భూగర్భ బావులు ఎందుకో తెలిస్తే ఆశ్చర్యపోతారు

- హైదరాబాద్‌లో రోడ్లపై వరదనీరు నిలిచే ప్రాంతాలపై ప్రభుత్వం దృష్టి
- వరదనీటిని కట్టడి చేసేందుకు భూగర్భ సంపుల నిర్మాణానికి శ్రీకారం
- ప్రయోగాత్మకంగా 14 చోట్ల భూగర్భ సంపుల నిర్మాణం



మిగతా »»4లో

## సర్వేలు తారుమారు : మహారాష్ట్రలో బీజేపీ గెలుపుపై డీకే అరుణ

4లో



- కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారన్న డీకే అరుణ
- అందుకే కాంగ్రెస్ కూటమిని తిప్పికొట్టారన్న బీజేపీ ఎంపీ
- రేవంత్ రెడ్డి చేసిన ప్రచారాన్ని ప్రజలు విశ్వసించలేదని వ్యాఖ్య

## మహారాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు : ప్రధాని మోదీ



4లో

**ఢిల్లీ / శాసనసభ :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించడంపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు.మహాయుతి కూటమికి ఆయన అభినందనలు తెలిపారు. ఇది అభివృద్ధికి, సుపరిపాలనకు ప్రజలు అందించిన విజయమని అభివర్ణించారు.

## మహారాష్ట్ర, జారండ్ ఫలితాలపై స్పందించిన రాహుల్ గాంధీ

**ఢిల్లీ / శాసనసభ :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ నేతృత్వంలోని కూటమి భారీ మెజారిటీ సాధించింది. రాష్ట్రంలో బీజేపీ, దాని మిత్రపక్షాలు ఆధిక్యంలో ఉన్నాయి.దీంతో ఈ ఎన్నికల్లో బీజేపీ మరోసారి అతిపెద్ద పార్టీగా అవతరించింది. మరోవైపు జారండ్‌లో జేఎంఎం కూటమి ఇక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితిలో ఉంది. జేఎంఎం ప్లస్ 57 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, ఎన్డీయే 23 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది.



4లో

## మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారు

4లో



**శాసనసభ / హైదరాబాద్ :** మహారాష్ట్రలో 5 గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీ ప్రజలు నమ్మలేదు అని స్పష్టం అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.



4లో

## మహారాష్ట్ర, జారండ్‌లో కలిపి కాంగ్రెస్‌కు 30 సీట్లు కూడా రాలేదు

**శాసనసభ / హైదరాబాద్ :** ఆర్థిక రాజధాని,వ్యవసాయం లో కీలక పాత్ర పోషించే మహారాష్ట్ర లో బీజేపీ గెలవడం సంతోషమన్నారు బీజేపీరాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి.ఆయన మీడియాతో మాట్లాడుతూ..

## గెలుపు అనంతరం మల్లికార్జున ఖర్గేను కలిసిన ప్రియాంక గాంధీ

- పరస్పరం మిఠాయి తినిపించుకున్న ప్రియాంక, ఖర్గే
- ప్రియాంక వయనాడ్, దేశం తరపున గళమెత్తుతారన్న ఖర్గే
- మహారాష్ట్ర ఫలితాలపై కారణాలను అన్వేషిస్తున్నట్లు వెల్లడి



వివరాలు »»4లో

శాసనసభ


## కొంగరకలాన్ లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి



**అదిబట్ల, శాసనసభ నియోజకవర్గ నవంబర్ 23 :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగర కలాన్‌లి (5వ వార్డు) లో కచ్చిర్ నుండి లట్టుపల్లి రవీందర్ రెడ్డి ఇంటి వరకు 10 లక్షల రూపాయల సిసి రోడ్డు,10 లక్షల రూపాయల అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని దశలవారీగా ఆదిభట్ల మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తాన్నమని ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరి, కౌన్సిలర్ వనం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి , స్థానిక నాయకులు గుబ్బ రాజు, శిగ మహేందర్, శ్రీనాథ్, కాకి మహేందర్, జంగమ్మ, నాగమ్మ, శిగ జంగమ్మ, శ్రీకాంత్,అర్జున్, రమేష్ మరియు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు పెన్షన్లు వెంటనే పెంచాలి

### కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు ముగింపు



**యాచారం శాసనసభ న్యూస్ (నవంబర్ 23) :** తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులకు పెన్షన్లు పెంచాలని కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు ఆరవ రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా... శనివారం వికలాంగుల యాచారం మండల అధ్యక్షుడు డేరంగుల ఈశ్వర్ రంగారెడ్డి జిల్లా వికలాంగులందరికీ దీక్షలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. వికలాంగుల సమస్యలు పరిష్కరించేంతవరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమాలు కొనసాగుతాయని ఆయన ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో యాచారం జంగయ్య, కొమ్ము రాములు, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చండూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా ఇర్గి శంకర్ నియామకం



**చండూర్ నవంబర్ 23 (శాసనసభ న్యూస్) :** ఎస్సీ సెల్ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం ఆదేశాల మేరకు నల్గొండ ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి శనివారం నల్గొండలో నియామకం పత్రం అందజేశారు. నా ఎన్నికకు సహకరించిన నాగరిగారి ప్రీతాం కి జిల్లా చైర్మన్ బోడా స్వామి కి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చండూరు పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజులలో పార్టీ కోసం నా వంతుగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బోయపర్తి లింగయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ బాకీ శివ,శ్రీను ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ జన్మదిన వేడుకలు



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 23 :** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు చింతపల్లి మండలం కేంద్రంలో ప్రముఖ వ్యాపార వేత్త,బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు వెంకట్ రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి బాణా సంచా కాల్చిపంచి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బంజారా ముద్దుబిడ్డ, నిస్వార్థపరుడు, నిత్యం ప్రజల్లో ఉండే ప్రజా సేవకులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు, రవీంద్ర కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వుండాలని ఆకాంక్షించారు.

## రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

### రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి
### నవంబర్ 26న ఇంద్ర పార్క్ లో జరిగే సభను జయప్రదం చేయాలి
### పెరుమండ్ల అంజయ్య, పి బ్రహ్మయ్య, ఎమ్మె అయిలయ్య



**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 23) :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , కర్షక, మతోన్మాద విధానాలను వ్యతిరేకంగా హైదరాబాదులో నవంబర్ 26న ఇంద్ర పార్క్ లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని, మండల పరిధిలో కూరగాయల మార్కెట్లో కరపత్రం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.శనివారం ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పెరుమండ్ల అంజయ్య,సిఐటియు పెండ్యాల బ్రహ్మయ్య,ఎమ్మె అయిలయ్య మాట్లాడుతూ.రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులు పండించిన పంట కు గిట్టుబాటు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలన్నారు.రాజ్యాంగాన్ని మార్చే కుట్ర,మనువాద సిద్ధాంతం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు.సిపిఎం పార్టీ పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నంలో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కే జంగయ్య, శీలం జంగారెడ్డి,ఇంద్రమ్మ,జియాదయ్య,శ్రీరాములు, సత్యనారి,డి రమేష్,రాములు తదితరులు పాల్గొన్నారు.

## గునుగల్ మోడల్ స్కూల్ ,హాస్టల్ ను అకస్మాత్తుగా తనిఖీ

### విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి
### యాచారం తహసిల్దార్ అయ్యప్ప



**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 23) :** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో గునుగల్ మోడల్ స్కూల్, హాస్టల్ ను అకస్మాత్తుగా యాచారం తహసిల్దార్ అయ్యప్ప తనిఖీ నిర్వహించారు. శనివారం ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... మోడల్ స్కూల్ హాస్టల్ వసతి గృహం వెనుకబడిన తరగతుల విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి.హాస్టల్ భవనాన్ని, పరిసరాలను పరిశీలించారు,వంటగదిని పరిశీలించారు, వండిన పదార్థాలను విద్యార్థులతో కలిసి తాసిల్దార్ అయ్యప్ప, ఆర్ఐ రామకృష్ణ భోజనం చేశారు. మెనూ సక్రమంగా అమలు జరుగుతుందా లేదా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని ఆయన సూచించారు. చదువుతోపాటు క్రీడలపై నైపుణ్యం పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థులకు ఏదైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను సలహాలు తీసుకోవాలని హాస్టల్ ఉపాధ్యాయులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి చౌరస్తాలో మహారాష్ట్ర గెలుపు సంబరాలు

**- మహారాష్ట్ర గెలుపు తరహాలో భవిష్యత్తులో తెలంగాణలో అధికారం తధ్యం**
**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు.**



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 23 :** చింతపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మహారాష్ట్ర బీజేపీ గెలుపు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు మాట్లాడుతూ మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను మహారాష్ట్ర ప్రజలు తిప్పి కొట్టారని, నరేంద్ర మోడీ పరిపాలనకు మద్దతు పలుకుతూ కాషాయపు జెండా రెపరెపలాడించారని అన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన అన్నారు.మహారాష్ట్ర బీజేపీ విజయోత్సవం సందర్భంగా చింతపల్లి మండల ప్రజలకు బిజెపి కార్యకర్తలు, నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుకుడపు రామకృష్ణ , సముద్రాల నగేష్ ,వెన్నం శేఖర్,మాసని సైదులు, బొడ్డు మహేష్, వడ్లకొండ వెంకటేష్,కుందేళ్ళ చెన్నయ్య,గజ్జె అభినవ్, మోర వెంకటరమణ,శివ కుమార్,లక్ష్మణ్,రాపర్తి సతీష్,అనిల్ యాదవ్, ప్రభాస్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలెక్టర్ ను కలిసిన మంకాల శేఖర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 23 :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్నం శ్రీశైలం పాల్గొన్నారు.

## బొంగులూరు మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్



**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 23 :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని బొంగులూరు మోడల్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీ చేసిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి.తనిఖీల్లో తాగునీటి సమస్య ఉందని విద్యార్థుల ఫిర్యాదు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉందని, అందుచేత ప్రతి ఒక్క విద్యార్థి విద్యను సమృద్ధిగా చదువుకుని బంగారు భవిష్యత్తు సంపాదించుకోవాలని తెలిపారు. హాస్టల్ వసతులు,ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే ఫిర్యాదు చేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

## లోక్ అదాలత్ పై విస్తృత ప్రచారం చేయండి



**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 23 :** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, జహీరాబాద్ ఆధ్వర్యంలో డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను పునస్కరించుకొని సీనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీ.కె.సూరి కృష్ణ న్యాయవాదులతో, పోలీస్ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలను బాధితులకు, కక్షిదారులకు తెలియజెప్పి రాజిమార్గం ద్వారా కేసులు సత్వర పరిష్కారం చేసుకునేలా చూడాలని తెలిపారు. లోక్ అదాలత్ పై విస్తృత ప్రచారం చేయాలని న్యాయవాదులకు, పోలీసులకు సూచించారు. రాజీ మార్గం ద్వారా కేసులు సత్వర పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. కక్షి దారులకు, బాధితులకు క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, లోక్ అదాలత్ పై ఎవరికైనా న్యాయ పరమైన ఏ సందేహాలున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, జహీరాబాద్ కార్యాలయంను గాని, న్యాయవాదులకు గాని సంప్రదించవచ్చని సూచించారు. సమావేశంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, వైస్ ప్రెసిడెంట్ మానెన్న, న్యాయవాదులు, పోలీస్ ఉన్నతధికారులు లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆసుపత్రులలో తనిఖీల కోసం 10 బృందాలు.. మంత్రి ఆదేశాలు



**శాసనసభ / హైదరాబాద్:** తెలంగాణలోని ఆస్పత్రుల్లో తనిఖీలు చేపట్టేందుకు ప్రత్యేకంగా 10 బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ఆసుపత్రులలో ఫైర్ సేఫ్టీ మెజర్స్‌పై ఉన్నతాధికారులతో మంత్రి భేటీ అయ్యారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని.. ఫైర్ సేఫ్టీపై తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలన్నారు. మొదటగా గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, %వీ×వీ% ఆసుపత్రుల నివేదిక అందించాలన్నారు.

శాసనసభ

ఆదివారం 24 నవంబర్ - 2024

# గురు నానక్ విశ్వవిద్యాలయం లో ఘనంగా జరిగిన జాతీయ స్థాయి హాకతోన్ 2024 (హాక్ - అరేనా) వేడుకలు







**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 23 :** ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ విశ్వ విద్యాలయంలో జాతీయ స్థాయి హ్యాకథాన్ 2024 కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ హ్యాకథాన్ యొక్క ముఖ్య లక్ష్యం యువతలో సాంకేతికతపై అవగాహన పెంచడం, వారికి సృజనాత్మకతను ప్రోత్సహించడం జాతీయ స్థాయిలో నూతన ఆవిష్కరణలు, సాంకేతిక పరిష్కారాలను ప్రోత్సహించడం వంటివి ప్రధానంగా ఉంటాయి. అలాగే విద్యార్థులు తమ నైపుణ్యాలను జాతీయ స్థాయిలో ప్రదర్శించుకునే అవకాశం పొందగలుగుతారని నిర్వాహకులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం మూడు రోజులు కొనసాగగా, దేశం యొక్క వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రతిభావంతులైన విద్యార్థులు మరియు ఇంజనీరింగ్ పరిజ్ఞానవంతులైన యువత పాల్గొన్నారు. ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో దేశవ్యాప్తంగా వివిధ విభాగాల్లో యువతకు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని పరీక్షించుకునే అవకాశం లభిస్తుందని, ఇందులో సాంకేతిక విజ్ఞానం, సమస్య పరిష్కార శక్తి, క్రియాత్మకత వంటి అంశాలు ప్రధానంగా ఉంటాయని ముఖ్య అతిధిగా పాల్గొన్న అభినవ్ ఎ , డైరెక్టర్ ఐ టి పాల్ టెక్, అతిధులుగా చంద్రకాంత్ దన్నే, అసోసియేట్ డైరెక్టర్ అసెంచర్ శైలేంద్ర కుమార్, డైరెక్టర్ ప్రాజెక్ట్ మానేజ్మెంట్, మైక్రోసాఫ్ట్ ఇండియా ఆర్%డ%డి, మిస్ గౌతమి కొత్తపల్లి, ఫ్యూషన్ ఫైనాన్సియల్ కన్సల్టెంట్ డెలాయిట్ - యూ ఎస్ ఐ లు పాల్గొని హాకథాన్ లో వివిధ సాంకేతిక అంశాలు, ఆధునిక టూల్స్ మరియు ఇన్నోవేటివ్ ఆలోచనలతో సృజనాత్మకమైన పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో విద్యార్థుల సమర్థతను దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు, కాలేజీలు, సాంకేతిక సంస్థలు నుంచి వచ్చిన 1500 మంది విద్యార్థులు, ప్రతిభావంతులైన సాఫ్ట్వేర్ రంగానికి సంబందించిన వారికి తమ అనుభవాలను పంచుకోవడానికి ఈ కార్యక్రమం వేదికగ ఉపయోగపడుతుందని తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ హ్యాకథాన్ అనేది ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్వేర్ డెవలప్మెంట్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డిజైన్, మరియు స్మార్ట్ సిటీ పరిష్కారాలపై ఆధారపడి ఉంటుందని , దేశంలోని ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కాలేజీలు, మరియు స్టార్టప్ కంపెనీలు ఈ పోటీలో పాల్గొని ఉత్సాహభరిత యువతకు, నూతన ఆవిష్కరణలకు, మరియు సాంకేతిక విభాగాలలో తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకునే అవకాశాలు లభిస్తాయని వాటిని అందిపుచ్చుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల వైస్ చైర్మన్ మరియు గురు నానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ ఐన సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ మాట్లాడుతు తమ విజ్ఞాపనను మన్నించి కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన కార్పొరేట్ రంగాలకు సంబందించిన యజమానులు మరియు నిపుణులను జ్ఞాపికలతో సన్మానించి వారికి ధన్యవాదాలు తెలియచేస్తూ విద్యార్థులను మరియు సిబ్బందిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ఇది హ్యాకథాన్‌లో పాల్గొనే యువతకు వారి ప్రతిభను ప్రతిష్టాత్మకమైన ఫోరములో ప్రదర్శించడానికి ఒక అద్భుతమైన వేదిక అని, ఇలాంటి కార్యక్రమాలు రాబోయే తరాలకు సాంకేతిక పరిజ్ఞానంలో నూతన మార్గాలను సృష్టించడంలో సహాయపడతాయని ఇందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి అయన ధన్యవాదాలు తెలియచేస్తూ భవిష్యత్తులో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు కావలిసిన మౌలిక సదుపాయాలను ఇంకా అభివృద్ధి చేస్తామని చెప్పారు. విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మరియు గురు నానక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ ఎస్ సైని విజేతలను గౌరవించిన అనంతరం మాట్లాడుతూ ఈ పోటీ యూజర్ ఫ్రెండ్లీ అప్లికేషన్లు, వెబ్‌సైట్లు, మరియు ఇతర సాంకేతిక పరిష్కారాలను సృష్టించడంపై దృష్టి సారిస్తుందని ,ఈ హాకథాన్ కార్యక్రమం విద్యార్థులకు గొప్ప సృజనాత్మక ఆలోచనలు, నూతన పరిష్కారాలను కనుగొనడం కోసం ప్రేరణ ఇవ్వడం ద్వారా వారి సామర్థ్యాలను మెరుగు పరుస్తుంది. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులకు జీవితంలో మరింత విజయాలను సాధించడానికి ఒక ప్రేరణగా నిలుస్తాయి" అని తెలిపారు.కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎస్ శ్రీనాథ రెడ్డి , డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి పార్థసారధి, ప్రిన్సిపాల్ డాక్టర్ కే వెంకట రావు, డాక్టర్ రిషి సయాల్, డాక్టర్ హరీష్ కుంద్రా, డీన్ స్టూడెంట్స్, స్టాఫ్ వెల్ఫేర్ మరియు ఈవెంట్ కో ఆర్డినేటర్ మరియు ఇతర విభాగ అధిపతులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మనసు చంపుకొని కూల్చివేతలు చేపట్టాం.. ఎఫ్టీఎల్ పరిధిలోని ఇళ్ల జోలికెళ్లం: హైడ్రా కమిషనర్



**శాసనసభ / హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం 'హైడ్రా' అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. చెరువులు, కుంటల ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేస్తున్నారు.ఇప్పటికే దాదాపు 300కు పైగా అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సినీ హీరో నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో హైడ్రా పేరు మార్మోగింది. ఇక ఈ కూల్చివేతల్లో భాగంగా.. కొందరు పేదల ఇండ్లను సైతం కూల్చేయటంతో సర్వత్రా విమర్శలు వచ్చాయి. కొందరు బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు పేదలకు ఇండ్లను అంటగట్టగా.. వాటిని హైడ్రా కూల్చివేయటంపై విమర్శలు వచ్చాయి.ఈ నేపథ్యంలో హైడ్రా కూల్చివేతలపై తాజాగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే ఎఫ్టీఎల్ పరిధిలో నివాసం ఉంటున్న వారి ఇళ్లను కూల్చే ప్రసక్తే లేదని అన్నారు. హైడ్రా చర్యలు తీసుకోవడంతోనే ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లపై ప్రజల్లో చర్చ జరిగి అవగాహన పెరిగిందని చెప్పారు. ఇప్పటివరకు ఆక్రమణలు జరిగాయని.. ఇకపై వాటి పరిధిలో కొత్త నిర్మాణాలు జరగకుండా చూడటమే హైడ్రా ఉద్దేశమన్నారు. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న నిర్మాణాలన్నీ కూల్చివేసి చెరువులను పరిరక్షించడం హైడ్రా ఉద్దేశం కాదని చెప్పారు. హైదరాబాద్ బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో శుక్రవారం (నవంబర్ 22) ఏర్పాటు చేసిన 'ఎఫ్‌టీఎల్ పరిధుల నిర్ధారణ', 'పట్టణాల్లో చెరువులు, నాలాలకు పునరుజ్జీవం' మేధోమథన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా ఉద్యమంగా చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం చేపడతామని అన్నారు. ఇప్పటి వరకు తాము తప్పుడు అనుమతులు ఇచ్చినవి, అనుమతులు రద్దు చేసిన ఇళ్లను మాత్రమే కూల్చివేశామన్నారు. పేదలవైనా, పెద్దలవైనా అనుమతులు లేకుంటే కూల్చివేశామని చెప్పారు. మనసు చంపుకొని కూల్చివేతలు చేపట్టామని.. ఈ క్రమంలో తాము మానవత్వ కోణంలో ఆలోచిస్తే సమాజానికి నష్టం జరుగుతుందని అన్నారు. గ్రేటర్ వ్యాప్తంగా చెరువుల అన్యాక్రాంతంపై ఇప్పటికే 4 వేలకుపైగా ఫిర్యాదులు అందాయని అన్నారు. స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఆయా చెరువులను రక్షిస్తామని చెప్పారు. అక్రమ నిర్మాణాల నియంత్రణకు లేటెస్ట్ టెక్నాలజీని వినియోగిస్తున్నామని అన్నారు. ఎఫ్టీఎల్ పరిధి నిర్ధారించాక ఏదైనా నిర్మాణం చేపడితే అలర్ట్ చేసే మేసెజ్ వస్తుందని రంగనాథ్ వివరించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే కొనింటి మానిక్ రావు



**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 23 :** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద జహీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు 390000 రూపాయలను స్థానిక జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమము లో చైర్మన్ మశ్చందర్, పట్టణ మాజీ అధ్యక్షులు యాకూబ్, పెంటా రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో బీజేపీ గెలుపుతో.... చండూరులో బిజెపి సంబరాలు

**చండూర్ నవంబర్ 23 (శాసనసభ న్యూస్) :** శనివారం వెలువడిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో మహా యుక్తి కూటమి అఖండ మెజార్టీ సాధించడంతో చండూరు పట్టణ కేంద్రంలో బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పందుల సత్యం గౌడ్ మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో 224 సీట్లతో అధికారాన్ని దక్కించుకోవడంతో అక్కడి ప్రతిపక్షాలు కంగుతున్నాయని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడ ప్రచారం నిర్వహించిన అసెంబ్లీ సీట్లలో మహా యతి కూటమి అభ్యర్థులు గెలుపొందారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం ఇక్కడి ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని అన్నారు. మహా యతి కూటమిలో భాగంగా అత్యధిక అసెంబ్లీ సీట్లు సాధించుకున్న బిజెపికి ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో మహారాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలోని మహాయుక్తీ కూటమి ప్రచరంచక



పాలనను అందిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, రాష్ట్ర స్టడీ సర్కిల్ భూతరాజు శ్రీహరి,బిజెవైఎమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేర్ల గణేష్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మదగొని నాగార్జున,మాజీ ఎంపీటీసీ రవిరాల శ్రీను, భూతరాజు దేవదాసు,సామ వెంకట్ రెడ్డి,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శివ,మండల ప్రధాన కార్యదర్శి పర్శనబోయిన శ్రీను, దోటి శివ,పేర్ల గురుస్వామి,మన్యం ప్రవీణ్,కోమటి ఓంకారం, ఇరిగి ఆంజనేయులు,పల్లెగోని చంద్రమౌళి,గండూరు మల్లేష్, చిట్టిప్రోలు వెంకటేశం,పగిల్లచంద్రశేఖర్,ఆవుల అశోక్, తోకల రవీందర్,పులకరం నాగరాజు,సామ సత్యనారాయణ రెడ్డి,నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి



**శాసనసభ / హైదరాబాద్ :** ఇందిరమ్మ రాజ్యంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేసి తీరతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆలయ అభివృద్ధిపై అధికారులతో చర్చించారు.తొలుత ఆలయం వద్దకు వచ్చిన మంత్రికి మంగళ వాయిద్యాలు, పూలమాలలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయంలోని సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మంత్రికి ఉపాలయంలోని లక్ష్మీ తాయారు అమ్మవారి ఆలయంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదం, చిత్రపటాన్ని అందించారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మంత్రితో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో గతంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మంత్రి పరిశీలించారు. అక్కడ కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. లెక్కల్లో చాలా తేడాలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి పట్టణ శివారులోని ఓ ఫంక్షన్ హాలులో భద్రాచలం అభివృద్ధిపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భద్రాద్రి ఆలయాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా మొదటి విడత రూ.68 కోట్లతో స్థల పరిశీలన పనులు త్వరలోనే మొదలు పెడతామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో మరిన్ని నిధులను మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి తెలిపారు.

## వనస్థలిపురం జోన్ నారాయణ లో ఘనంగా జోనల్ స్పోర్ట్స్ మీట్ వేడుకలు





**వనస్థలిపురం నవంబర్ 23 (శాసనసభ న్యూస్) :** వనస్థలిపురం జోన్ నారాయణ స్కూల్స్ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను నారాయణ ప్రీమియర్ లీగ్ అనే పేరుతో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా వేడుకలు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థలు విద్యార్థులకు అత్యున్నతమైన అకడమిక్ కరిక్యులంతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఆటలు, పాటలు, వ్యాయామాలు, కో-కరిక్యులర్ యాక్టివిటీస్ కి కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిధిగా వచ్చిన విద్యాసంస్థల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ యాజమాన్యం తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు, విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం వినూత్నంగా ఆలోచిస్తూనే ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే విద్యార్థులను శారీరకంగా,మానసికంగా ఆరోగ్య



వంతులను చేయటం కోసం ఈ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు.వనస్థలిపురం జోన్ ఏ.జి.ఎం. రవీంద్రబాబు మాట్లాడుతూ ఈ స్పోర్ట్స్ మీట్ కు విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పీఈటీలకు, వైస్- ప్రిన్సిపల్స్ కు, ప్రిన్సిపల్స్ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ఎంతో



వేడుకగా జరిగిన ఈ స్పోర్ట్స్ మీట్ లో ప్రిన్సిపల్స్ అనూ సింగ్, రవి కుమార్, బాబ్జీ, నౌషీన్ ఫాతిమా, మాధవి, లావణ్య రెడ్డి,రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ విభాగ అధ్యక్షులు ,అకడమిక్ డీన్స్, కో-ఆర్డినేటర్స్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్స్ మరియు అధ్యక్షులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్,టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ మెంబర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన ఆశ వర్కర్లు



**శాసనసభ / హైదరాబాద్ :** ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ ఆశ వర్కర్స్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వినతిపత్రం అందజేశారు.శనివారం వెస్ట్ మారేడ్పల్లిలోని ఎమ్మెల్యే ఆఫీసులో ఆయనను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో అనేక హామీలను ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

శాసనసభ
తెలుగు దినపత్రిక
ఆదివారం 24 నవంబర్ - 2024

# రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్ధాలు, అసత్యాలు మాని ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలి

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇక్కడి ప్రజలను మోసం చేస్తున్న తీరును మహారాష్ట్ర ప్రజలు గుర్తించారన్నారు. తెలంగాణలో ఏదో పొడిచేశామని రేవంత్ రెడ్డి చేసిన అబద్దపు ప్రచారాలను మరాఠా ప్రజలు నమ్మలేదన్నారు. మీ ప్రచారాలు, ప్రసంగాలు, బ్యాగులు, ఛాపర్లు అన్ని కూడా కాంగ్రెస్ ను ఘోర ఓటమి నుంచి కాపాడలేకపోయాయని విమర్శించారు. మహారాష్ట్రలోఅదానీని గజదొంగగా అభివర్ణించి తెలంగాణలో అదే అదానీతో వ్యాపార, వాణిజ్య సంబంధాలు పెట్టుకున్న విషయాన్ని ప్రజలు గుర్తించారని కేటీఆర్ అన్నారు.ఇకనైనా ముఖ్యమంత్రి పదవికి న్యాయం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రిగా తన ప్రాథమిక కర్తవ్యంపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే పని మీద దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డి కి కేటీఆర్ సలహా ఇచ్చారు.**రానున్నది ప్రాంతీయ పార్టీల శకమే** మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు, ప్రాంతీయ ఆస్తిత్వాలను చులకనగా చూసిన బీజేపీ రెండు జాతీయ పార్టీలను ప్రజలు తిరస్కరించారన్నారు. 2024 లోక్ సభ ఎన్నికల ఫలితాల నాటి నుంచే దేశంలో సంకీర్ణ శకం మొదలైందని గుర్తు చేశారు. భవిష్యత్ లోనూ ఇదే ట్రెండ్ కొనసాగటం ఖాయమన్నారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు సొంతంగా ఏ రాష్ట్రంలో కూడా ప్రభుత్వాలు ఏర్పాటు



చేసే పరిస్థితిలో లేవని కేటీఆర్ చెప్పారు. జాతీయ పార్టీలకు అడ్డుగా నిలబడి రాష్ట్రాల అస్తిత్వం, అభివృద్ధి కోసం పోరాటం చేసే పార్టీలను వేధిస్తే ప్రజలే తిరగబడి బుద్ధి చెబుతామని జారండ్ ప్రజలు నిరూపించారన్నారు. హేమంత్ సోరెన్ ను వేధించిన కేంద్రానికి ఈ ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టారన్నారు. జారండ్ లో ఘన విజయం సాధించిన జారండ్ ముక్తి మోర్చా కు, ఆ పార్టీ అధ్యక్షులు హేమంత్ సోరెన్ కు కేటీఆర్ అభినందనలు తెలిపారు.**ప్రాంతీయ పార్టీలతో అండతోనే మహారాష్ట్రలో బీజేపీ గెలుపు** మహారాష్ట్రలోనూ బీజేపీ గెలిచేందుకు ప్రాంతీయ పార్టీ నేతలు ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ లే కీలకమయ్యారన్నారు. ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యత పెరగడం దేశ సమాఖ్య స్ఫూర్తికి, రాష్ట్రాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని చెప్పారు. భవిష్యత్తులోనూ కేసీఆర్ లాంటి బలమైన ప్రాంతీయ నాయకులను ప్రజలు ఆశీర్వదించి, అండగా నిలిస్తే దేశాభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధి ఆ తీర్పు దోహదం చేస్తుందని చెప్పారు.**కాంగ్రెస్ చేతగాని తనంతోనే బీజేపీ పురోగతి** మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమితో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలహీన పడుతుందని కేటీఆర్ చెప్పారు. గతంలో హర్యానాలో, ఇప్పుడు మహారాష్ట్రలో గెలుస్తుంది అని భావించినప్పటికీ రెండు రాష్ట్రాల్లో ప్రజల మనసులను ఆ పార్టీ గెలుచుకోలేకపోయిందన్నారు. తెలంగాణ, కర్ణాటకలో మోసాలను దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ ఎన్నికల ఫలితాలతో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఏమాత్రం మంచి అభిప్రాయం లేదని తేలిపోయిందన్నారు. బీజేపీకి బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని దయనీయ పరిస్థితిలో ఆ పార్టీ ఉందని చెప్పారు. కేవలం కాంగ్రెస్ చేతగానీ, అసమర్ధ విధానాల కారణంగానే బీజేపీ మనుగడ కొనసాగుతుందని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు బలంగా లేని చోట మాత్రమే బీజేపీ గెలుస్తుందన్నారు. తమ చేతగాని తనాన్ని, అసమర్ధతను గుర్తించాల్సింది పోయి ఇప్పటికీ సిగ్గు లేకుండా ప్రాంతీయ పార్టీలను ఎలా అంతం చేయాలన్న కుట్రపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టిందని మండిపడ్డారు. ప్రాంతీయ పార్టీలను లేకుండా చేయాలన్న కుట్రలో కాంగ్రెస్ ఎక్కువ కాదు...బీజేపీ తక్కువ కాదన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి దేశంలో ప్రాంతీయ పార్టీలు ఉండొద్దన్నట్లుగా కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ లు ఎన్ని కుట్రలు చేసిన ప్రాంతీయ పార్టీలను ఏమీ చేయలేరన్నారు.

## ఈ విజయం మీదే.. ఇక నా గళం వినిపిస్తా: ప్రియాంక గాంధీ



తొలిసారి ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ.. భారీ విజయాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె వయనాడ్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. "మీరు నాపై ఉంచిన నమ్మకానికి ఉప్పొంగిపోతున్నాను" అంటూ సంతోషం వ్యక్తంచేశారు. పార్లమెంట్‌లో వయనాడ్ గళం వినిపించేందుకు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించారు."ఈ అపూర్వ విజయాన్ని అందించినందుకు వయనాడ్ ప్రజలకు నా కృతజ్ఞతలు. ఇది మీ విజయమని భావించేలా.. మీ కలలు, ఆశలను అర్థం చేసుకున్న వ్యక్తిగా పార్లమెంట్‌లో నా గళం వినిపిస్తాను. ఈ గౌరవాన్ని అందించి, నాపై అపారమైన ప్రేమ చూపినందుకు ధన్యవాదాలు. యూడీఎఫ్‌లోని నా సహచరులు, కేరళ వ్యాప్తంగా ఉన్న నేతలు, కార్యకర్తలు, వాలంటీర్లు, నాకోసం ఎంతగానో కష్టపడి పనిచేసిన నా కార్యాలయ ఉద్యోగులకు ధన్యవాదాలు. మీరంతా రోజుకు 12 గంటలు అవిశ్రాంతంగా నాతో కలిసి ప్రయాణించి, మనమంతా నమ్మే ఆశయాల కోసం నిజమైన సైనికుల్లా పనిచేశారు. నా తల్లి, భర్త, పిల్లలు అందించిన ప్రేమ, ధైర్యానికి ఏ కృతజ్ఞతలు సరిపోవు. రాహుల్.. నువ్వు అందరికంటే ధైర్యవంతుడివి. నాకు దారిచూపి, నా వెన్నంటి నిలిచినందుకు థ్యాంక్యూ" అని ప్రియాంక ఆ పోస్టులో రాసుకొచ్చారు.

## హైదరాబాద్‌లో భూగర్భ బావులు - ఎందుకో తెలిస్తే ఆశ్చర్యపోతారు

హైదరాబాద్‌లో ప్రధాన రహదారులపై నిలిచే వరదనీటి నుంచి నగరవాసులు, వాహనదారుల కష్టాలను గట్టెక్కించేందుకు చేపట్టిన భూగర్భ సంపుల నిర్మాణాన్ని జీహెచ్ఎంసీ శరవేగంగా పూర్తి చేస్తోంది. 6 జోన్లలో ఒక్కో జోన్‌కు 5 చొప్పున నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకోగా ప్రాథమికంగా అత్యంత సమస్యాత్మకంగా ఉన్న 14 ప్రాంతాల్లో భూగర్భ సంపుల నిర్మాణం చేపట్టారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూ. 20 కోట్లు కేటాయించగా 10 లక్షల నుంచి 40 లక్షల లీటర్ల సామర్థ్యంతో నిర్మిస్తున్నారు. తద్వారా ఆయా ప్రాంతాల్లోని వరద నీటిని సంపుల్లోకి మళ్లించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూసేందుకు పనులు చేస్తున్నారు.ఖైరతాబాద్ జోన్‌పరిధిలో సచివాలయం ఎదురుగా 30 లక్షల లీటర్ల సామర్థ్యంతో భూగర్భ సంపును నిర్మించారు. 150 అడుగుల లోతులో 4 ఇంజక్షన్ బోర్‌వెల్స్ వేసి వరదనీటిని మళ్లించనున్నారు. దాదాపు ఆ పనులు పూర్తికాగా సంపు చుట్టూ గ్రిల్స్ బిగిస్తున్నారు. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఇప్పటికే అక్కడ మట్టిని తొలగించి తారురోడ్డు వేశారు. ప్రయాణ ప్రాంగణానికి వచ్చేవారికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. రాజ్‌భవన్‌రోడ్డులోని లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ వద్ద 13 లక్షల లీటర్ల సామర్థ్యంతో రెండు, ఆర్టీఏ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారిపై 10 లక్షల లీటర్ల సామర్థ్యంతో మరో సంపు నిర్మించారు.ఖైరతాబాద్ లోనే 12 భూగర్భ సంపుల నిర్మాణం : అక్కడ కేబుల్స్ అడ్డురావడంతో ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు



తీసుకున్నారు. వాహనాల రాకపోకలకు కుంగిపోకుండా పకడ్బందీగా నిర్మాణం చేపట్టారు. ఉపరితలంలో నలువైపుల నుంచి వచ్చే వరద నీరంతా అందులోకి మళ్లించేలా ఏర్పాట్లు చేశారు. వరదనీరు ఎక్కువైతే అక్కడి నుంచి మోటార్ల ద్వారా సమీపంలోని వరద కాలువలోకి మళ్లించేలా తీర్చిదిద్దుతున్నారు. ఆ నాలుగు చోట్ల పనులు పూర్తి కావడంతో పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్ వాటిని పరిశీలించారు. భూగర్భ సంపుల సామర్థ్యం ఆయా ప్రాంతాల్లో కురిసే వర్షపాతం, వరద నీటి సమస్యను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగతా ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను దాన కిషోర్ ఆదేశించారు. ఒక్క ఖైరతాబాద్ జోన్‌లోనే 12 భూగర్భ సంపుల నిర్మాణం మొదలు పెట్టగా మూడు నెలలు శ్రమించి నాలుగు పూర్తి చేశారు. శేరిలింగంపల్లి, చార్మినార్ జోన్లల్లో మరో రెండింటి నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. వచ్చే రెండేళ్లలో వరద నీటి నివారణ కోసం సుమారు రూ.100 కోట్లతో ప్రభుత్వం ఆ భూగర్భ సంపులను నిర్మిస్తోంది.

## ఆ పిల్లల కుటుంబాలకు 10 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి.. ఎమ్మెల్సీ కవిత డిమాండ్

ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు ఏ ఒక్క పాఠశాలను చూసినా ఏదో ఒక సంఘటన జరిగిన దాఖలాలు ఉన్నాయని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల వ్యవస్థ ధ్వంసమైన పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. మరణించిన 42 మంది పిల్లల కుటుంబ సభ్యులకు రూ 10 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజను, ఆమె కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.... తరుచూ ఇలాంటి ఘటనలు జరుగుతుండటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పసిబిడ్డల ప్రాణాలు పోతుంటే ప్రభుత్వం పట్టనట్టు ఉండటం



సరికాదని సూచించారు."ప్రభుత్వం వచ్చి 11 నెలలు అవుతుంది, సగటున నెలకు ముగ్గురు చొప్పున ఇప్పటి వరకు 42 మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బిడ్డలు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆహారం విషతుల్యమై మరణించారు. సగటున పదిరోజులకు ఒక పసి ప్రాణాన్ని ప్రభుత్వం పొట్టన పెట్టుకుంటోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని సంక్షేమ శాఖలు కూడా ముఖ్యమంత్రి వద్ద ఉండటం వల్ల సమయం వెచ్చించలేకపోతున్నట్లు కనిపిస్తోందని అన్నారు. కనీసం పది నిమిషాల సమయాన్ని కేటాయించి సమీక్ష చేస్తే పసి ప్రాణాలను కాపాడే పరిస్థితి ఉంటుందని సూచించారు. నారాయణపేట హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కారణంగా పిల్లలు అనారోగ్యం పాలైన తర్వాత ముఖ్యమంత్రి సమీక్ష చేసిన మరునాడే అలాంటి మరో సంఘటన జరగడం ఆందోళనకరమని అన్నారు. పిల్లలు కూడా ధర్నా చేస్తున్నారని గుర్తు చేశారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు ఐఐటీ, ఐఐఎంకు వెళ్లాలా లేకపోతే ఎవరెస్టు అధిరోహించాలా అన్న ఉన్నతమైన ఆశయాలు, లక్ష్యాలతో వెళ్లిన సందర్భాన్ని తెలంగాణ సమాజం చూసిందని గుర్తు చేశారు.

## మహారాష్ట్ర, జారండ్‌లో కలిపి కాంగ్రెస్‌కు 30 సీట్లు కూడా రాలేదు

కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిన డబల్ ఇంజన్ సర్కార్ పై మహారాష్ట్ర ప్రజలు అత్యధిక ఓట్లు, సీట్లు ఇచ్చారని, గత పార్లమెంట్ ఎన్నికల్లో రిజర్వేషన్ లు ఎత్తివేస్తారని చేసిన ప్రచారం తో కాంగ్రెస్ లబ్ధి పొందిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కులం, మతం, భాష పేరుతో గురివింద గింజ సామెత గా ప్రచారం చేసిందని, అన్ని రకాల నష్టాలకు , ప్రజల ఇబ్బందులకు గురి చేసిన పార్టీ కాంగ్రెస్ అని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీ కు మతిమరుపు పెరిగిపోయిందని, అత్యధిక కాలం ఈ దేశం లో కాంగ్రెస్ పాలించింది అనే అంశాన్ని మరిచిపోయారన్నారు. అంతటికీ బీజేపీ కారణం అని ప్రచారం చేస్తున్నారని, జారండ్, మహారాష్ట్ర ల్లో కలిపితే ఆ పార్టీ 30 సీట్లు దాటే పరిస్థితి లేదన్నారు కిషన్ రెడ్డి. మహారాష్ట్ర లో విపక్ష హోదా కూడా కాంగ్రెస్ కు రాలేదు అని, రాజ్యాంగాన్ని చేతబట్టుకుని కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేశారని ఆయన విమర్శించారు.అంతేకాకుండా..'బీజేపీ నేతృత్వంలో మూడో సారి అధికారం లోకి వచ్చాము.. పెద్దల సూచన మేరకు శివసేన ను తీసుకొని పోటీ చేసి గెలిస్తే ముఖ్యమంత్రి పీఠం కోసం వెన్నుపోటు పొడిచారు... కాంగ్రెస్ తో ఉద్ధవ్ ఠాక్రే జత కట్టారు.. బీజేపీ పలు రాష్ట్రాల్లో రెండు, మూడు నాలుగో సారి



అధికారం లోకి వచ్చాము.. కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలకే పరిమితం అయింది.. బై ఎలక్షన్స్ లో కూడా బీజేపీ సత్తా చాటింది.. యూపీ లో 9 సీట్లను ఎస్పీ కి కాంగ్రెస్ అప్పగించింది అయినా అక్కడ 7 సీట్లు బీజేపీ గెలిచింది.. మహారాష్ట్ర లో గత ఎన్నికల్లో 44 సీట్లు కాంగ్రెస్ గెలిస్తే ఇప్పుడు అందులో సగం కూడా గెలవలేక పోయింది.. మహారాష్ట్ర లో నాలుగు విమానాలు సిద్దం చేసారు...పలితాలు రాగానే ఎమ్మెల్యేలను తరలించేందుకు అద్భుత ప్లానింగ్ చేసింది.. ప్రజల నాడి నీ పసిగట్టలేక మరోసారి ప్రజల ముందు నవ్వుల పాలు అయింది.. బాల సాహెబ్ ఠాక్రే సిద్ధాంతాలకు విరుద్ధంగా ఉద్ధవ్ ఠాక్రే కాంగ్రెస్ తొ కలిసినందుకు .. బాలాసాహెబ్ ఠాక్రే ను నమ్మేవాళ్ళు అందరూ మూకుమ్మడి గా మోడీ నేతృత్వం లోని పార్టీలకు ఓటు వేశారు..ఉద్ధవ్ ఠాక్రే కు వచ్చిన ఓట్లు కూడా శివసేన వ్యతిరేక ఓట్లు.. రాజకీయ అవకాశ వాదం, అహంకారానికి మహారాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారు.. జారండ్ లో అనుకున్న పలితాలు సాధించలేకపోయాము.. గతం లో బీజేపీ కి వచ్చిన ఓట్లను, సీట్లను జారండ్ లో నిలబెట్టుకోగలిగాం.. సంజయ్ రౌత్ ఒక సిగ్గులేని రాజకీయ నేత.. పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ వచ్చినప్పుడు evmల గురుంచి ఎందుకు మాట్లాడలేదు.. తెలంగాణ లో, కర్ణాటక లో, హిమాచల్ లో వాళ్లు గెలిస్తే evmలు బాగున్నట్టు.. బీజేపీ గెలిస్తే EVMలు టాంపర్ అయినట్టు.. ఇతర దేశాలకు వెళ్లి దేశం పట్ల, మోడీ పట్ల విషం చిమ్మడం కాంగ్రెస్ కు అలవాటు అయింది.. వయనాడ్ లో బీజేపీ గట్టి పోటీ ఇచ్చింది..బీజేపీ సాధారణ కార్యకర్తను అక్కడ పోటీకి నిలబెట్టింది.. నాందేడ్ లో బీజేపీ గెలవబోతుంది.. మహారాష్ట్ర కీలకమైన రాష్ట్రం..మహారాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు.. రేవంత్ రెడ్డి ప్రచారం పని చేయలేదు.. అయన వసూల్ చేసి పంపించిన డబ్బులు పనిచేయలేదు.. ఇక్కడ టీఆర్ఎస్ పోవాలని, తెలంగాణ లో ఓటు వేశారు' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## నా సొంత నియోజకవర్గ ప్రజల్ని నేనెందుకు ఇబ్బంది పెడతాను?

భూసేకరణ నేపథ్యంలో గురువారం నాడు వామపక్ష పార్టీల నేతలు వికారాబాద్ జిల్లా లగచర్ల, రోటితండాలలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అక్కడి సమస్యలను వారు సీఎం దృష్టికి తీసుకు వెళ్లారు.రైతు సదస్సును మూడ్రోజులు నిర్వహించండి ప్రజా ప్రభుత్వ విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్‌లో నవంబర్ 30న జరగనున్న రైతు సదస్సులో అధిక సంఖ్యలో రైతులు పాల్గొనేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇది బహిరంగ సభలా కాకుండా రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమంలా ఉండాలన్నారు. నేడు ఆయన వ్యవసాయ శాఖపై సమీక్ష నిర్వహించారు.వ్యవసాయంలో వస్తున్న ఆధునాతన సాగు పద్ధతులను, మెలకువలను రైతులకు తెలియజేసేలా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు అప్పటికప్పుడు వచ్చి వెళ్లేలా కాకుండా వారికి అవగాహన కల్పించేలా మూడ్రోజుల పాటు సదస్సు నిర్వహించాలన్నారు. అందుకే ఈ స్టాల్స్‌ను 28వ తేదీ నుంచి అందుబాటులో ఉంచాలన్నారు. భూసేకరణ పరిహారం పెంపును కూడా పరిశీలిస్తామని వెల్లడించారు.

## సర్వేలు తారుమారు: మహారాష్ట్రలో బీజేపీ గెలుపుపై డీకే అరుణ

మహారాష్ట్రలో బీజేపీ కూటమి 'మహాయుతి' గెలుపుపై బీజేపీ నేత, ఎంపీ డీకే అరుణ స్పందించారు. మహారాష్ట్రలో సర్వేలు, అంచనాలు తారుమారయ్యాయన్నారు. ఇప్పటికే అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేస్తున్న మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారని, అందుకే వారి కూటమిని తిప్పికొట్టారన్నారు. మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రచారం చేశారని, కానీ ఆయన మాటలను అక్కడి ప్రజలు విశ్వసించలేదన్నారు.మహారాష్ట్ర బీజేపీకి అద్భుత విజయాన్ని ఇచ్చిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇక్కడ అభివృద్ధి గెలిచిందని, కాంగ్రెస్ ఓడిందన్నారు. కాంగ్రెస్ కూటమి బూటకపు వాగ్దానాలను తిరస్కరించి, అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రజలు అభినందనీయులు అన్నారు.ప్రధాని మోదీ డబుల్ ఇంజిన్ సర్కార్‌పై ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసాన్ని ఇది వెల్లడిస్తోందన్నారు. మహారాష్ట్ర నిర్మాణం పట్ల బీజేపీ నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. విజయాన్ని అందించిన ఈ చారిత్రక క్షణాలు... అభివృద్ధి, సుపరిపాలన ఆకాంక్షించిన ప్రజలందరివీ అన్నారు.

## మహారాష్ట్ర, జారండ్ ఫలితాలపై స్పందించిన రాహుల్ గాంధీ

తాజాగా ఈ ఫలితాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు.జారండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి ఘన విజయం సాధించడంతో రాహుల్ గాంధీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, కాంగ్రెస్, జారండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇది రాజ్యాంగం, నీరు, అడవులు, భూమి పరిరక్షణ సాధించిన విజయం అని పేర్కొన్నారు. అదే సమయంలో, మహారాష్ట్ర ఫలితాలు అనూహ్యమైనవిగా పేర్కొన్న ఆయన, పార్టీ వాటిపై వివరణాత్మక విశ్లేషణ చేస్తుందని చెప్పారు. మహారాష్ట్ర ఓటర్లు, పార్టీ కార్యకర్తల మద్దతు, కృషికి రాహుల్ గాంధీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే వయనాడ్‌లో ప్రియాంక గాంధీని స్థానిక ఓటర్లు భారీ మెజార్టీతో గెలిపించినందుకు గర్విస్తున్నానన్నారు. ఈ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి ప్రియాంక పాటుపడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహారాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు : ప్రధాని మోదీ

ఐక్యంగా మరిన్ని విజయ తీరాలను చేరాలని ఆయన ఆకాంక్ష వెలిబుచ్చారు.ఇది అభివృద్ధి విజయమని, సుపరిపాలన సాధించిన గెలుపని, సమష్టిగా ఉంటే మనం మరింత ఎత్తుకు ఎదుగుతామని ప్రధాని మోదీ అన్నారు. మాకు ఇంతటి చారిత్రక విజయం అందించిన మహారాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా యువతకు, మహిళలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని ఆయన చెప్పారు. మహారాష్ట్ర ప్రగతికి అహరహం పాటుపడతామని బీజేపీ హామీ ఇస్తోందని పేర్కొన్నారు.ఈ మేరకు ప్రధాని మోదీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. కాగా మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార కూటమి 220కి పైగా స్థానాల్లో విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కేవలం 50 స్థానాలకు పరిమితమైంది. ఇతరులు ఐదు స్థానాల్లో గెలిచారు.

## గెలుపు అనంతరం మల్లికార్జున ఖర్గేను కలిసిన ప్రియాంక గాంధీ

కేరళలోని వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన ప్రియాంక గాంధీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. వయనాడ్‌లో ప్రియాంక 4 లక్షల పైచిలుకు మెజార్టీతో విజయం సాధించారు. ఈ గెలుపు అనంతరం ఖర్గేను కలిశారు. ఇరువురు పరస్పరం మిఠాయి తినిపించుకున్నారు. అనంతరం ప్రియాంకకు ఖర్గే శాలువా కప్పి అభినందించారు. ఓ చిన్నారితో ప్రియాంకకు పుష్పగుచ్ఛం ఇప్పించారు.పార్లమెంట్‌లో ప్రియాంక గాంధీ వయనాడ్, దేశం తరపున గళమెత్తుతారని ఖర్గే పేర్కొన్నారు. ఆమె చురుకైన నాయకత్వం, కరుణ, దయ, సంకల్పం, నిబద్ధత ప్రజాస్వామ్యానికి మరింత దోహదపడతాయన్నారు. వయనాడ్‌లో తమను ఎన్నుకున్నందుకు ప్రజలకు ఆయన కృతజ్ఞత తెలిపారు.మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఊహించలేదని ఖర్గే అన్నారు. ఈ ఓటమికి గల కారణాలపై అన్వేషిస్తున్నట్లు చెప్పారు. ఛత్రపతి శివాజీ, అంబేడ్కర్ సిద్ధాంతాలకు తాము నిజమైన ప్రతినిధులం అన్నారు. తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఝూరండ్ ప్రజలు తమ హక్కులు, నీరు, అడవులు, భూసమస్యలకు ప్రాధాన్యం ఇచ్చారని, అందుకే తమ కూటమికి విజయాన్ని అందించారన్నారు. తప్పుడు రాజకీయాలను తిప్పికొట్టారన్నారు.

## మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారు

ఆయన ట్విట్టర్ (ఎక్స్) వేదికగా.. తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించి గుణపాఠం చెప్పారని, తెలంగాణలో మహిళలకు ₹ 2,500 ఇస్తామన్న మహాలక్ష్మి పథకం అమలు చేయకుండా మహారాష్ట్ర లో ₹3,000 ఇస్తామనడం, రైతు భరోసా ఎగ్గొట్టడం, ఆసారా ధోఖ, రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయకపోవడం వంటివి మహారాష్ట్ర లో తీవ్ర ప్రభావం చూపెట్టాయన్నారు. తెలంగాణ ప్రజలు మహారాష్ట్ర లోని ముంబయి, షోలాపూర్ , పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తుండడం వలన కాంగ్రెస్ మోసాలు విరివిగా మహారాష్ట్ర లో ప్రచారం అయ్యాయి అనేది సుస్పష్టమైందన్నారు హరీష్ రావు. బీజేపీ పార్టీ.. హేమంత్ సోరెన్ పై పెట్టిన అక్రమ కేసులు, అరెస్టులు, పార్టీ చీల్చే ప్రయత్నాలను జారండ్ ప్రజలు తిప్పి కొట్టారని, బీజేపీ కక్ష సాధింపు విధానాలని ప్రజలు హర్షించడం లేదని తేలిపోయింది. విజయం సాధించిన హేమంత్ సోరెన్ కు శుభాకాంక్షలు తెలిపారు హరీష్ రావు.